# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
# సూర్య




www.suryaa.com

మంగళవారం 07 మే 2024 02 పేజీలు


## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ జి తేష్ వి పాటిల్


కామారెడ్డి ,మే0 6,సూర్య మేజర్ న్యూస్




ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఈనెల 8లోగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వీదులలో ఉండి ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని జిల్లాలోని శాఖ అధికారులకు సూచించారు. ఉద్యోగులకు కూడా ఎన్నికల సంఘం నుండి వారి చరావానికి వచ్చిన సందేశం ఆధారంగా ఆయా నియోజకవర్గాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు మద్దూరు ఎల్లారెడ్డి తహసిల్దార్ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగుల కోసం ఎన్నికల సంఘం ఈనెల 8 వరకు కొనసాగిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు పోస్టల్ బ్యాలెట్ వేయడానికి అవకాశం ఉండదని అన్నారు. ఈనెల 3న జరిగే పోలింగ్ రోజు వేయడానికి అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కామారెడ్డి లో 2167 చుక్కల్లో 1081 ఎల్లారెడ్డిలో 1298 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

## నేటి నుండి రైతులకు పంట నష్టపరిహారం చెల్లింపు

బిక్కనూర్ ,మే 06 సూర్య మేజర్ న్యూస్:



గత మార్చి 16 నుండి 24వ తేదీ వరకు జిల్లాలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరియారాన్ని నేటి నుండి రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కృషితో ఎన్నికల కమిషన్ హామీతో జిల్లాలో తొమ్మిది వేల ఒక వంద ఏడు మంది రైతులకు నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి రుణపడి ఉంటారని చెప్పారు.

## ఉరి వేసుకొని ఒకరు మృతి

లింగంపేట్ 06 సూర్య,మేజర్ న్యూస్

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామానికి చెందిన చాకలి రాజు 35 అనే వ్యక్తి సోమవారం ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మూడు నెలల క్రితం బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కి వెళ్లి కూలి పని చేసుకుంటూ జీవిస్తుండగా ఈనెల 2 న బంధువు రాజవ్వ చనిపోగా హైదరాబాదు నుండి ఈనెల 5 ఆదివారం భవానిపేటకు వచ్చి దినకర్మ ఉండడంతో రేవుకు పోయి వచ్చేసరికి బ్యాగులో పెట్టిన పట్టగొలుసులు కనిపియ్యక పోవడంతో ఎవరో తీసారని తిట్టడంతో మమ్మల్నే ఉద్దేశపూర్వక తిడుతున్నాడని పాత కక్షలు మనసులో ఉంచుకొని గ్రామానికి చెందిన గోపాల్, అనిల్,సంగవ్వలు కలిసి చాకలి రాజుని గుద్ది బెదిరింపులు గురి చేయడంతో అట్టి అవమానం భరించలేక రాజు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని చనిపోయినట్లు భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జోరందుకుంది అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి, మే 06సూర్య మేజర్ న్యూస్



జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మంచి ఊపు మీద ఉందని టాబ్ ఎంట్రీ కూడా వేగవంతంగా జరుగుతుందని ,మూడు రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ చంద్రమోహన్అన్నారు. కాగా ఎప్పుడైనా అకాల వర్షాలు పడే ప్రమాదం ఉన్నందున ఎల్లవేళలా అప్రమోత్తంగా ఉంటూ రాత్రి పోయాక కూడా సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ ఏ రోజు కారోజు పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సూచించారు. సోమవారం మండలం కృష్ణాజివాడి సంతాయిపల్లి, బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనుతాడ్వాయియిల్లో ఎస్ కే జీఎన్ రైస్ మిల్ ఇండస్ట్రీస్కు జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు డిప్యూటీ తాసిల్దార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎండలు బాగా ఉన్నందున నీడ మంచినీరు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం తూర్పారాబట్టుటకు ప్యాడే క్లీనర్లకు గన్ని బ్యాగులు అందించాలని ఎటువంటి తరుగు తీయరాదని నిర్వాహకులకు సూచించారు. కూడా కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చిన వెంటనే అన్లోడ్ చేసుకునే ఆన్లైన్ ప్రోక్యూమెంట్ మేనేజ్మెంట్ సిస్టంను ఓపిఎంఎస్లో నమోదు చేసి అకానాలెడ్జ్ జారీ చేయాలన్నారు. ఇందులో ఎటువంటి అభ్యంతరాలు చెప్పరాదని తాత్పర్యం చేరాలని లారీలను త్వరగా పంపించాలని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 31 కొనుగోల కేంద్రాల ద్వారా 34251 మంది రైతులకు చెందిన 452 కోట్ల విలువగల 1, 91,567 మెట్రిక్ ధాన్యం కొనుగోలు చేసి 86% ట్యాబ్ ఎంట్రీ చేసి 77 శాతం మేర అనగా 47,658 మెట్రిక్ టన్నులకు సంబంధించి 325 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగతా వారికి టాబ్లెట్లు పూర్తయిన వెంటనే డబ్బులు వారి ఖాతాలో వేస్తామని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి,మే 06 సూర్య మేజర్ న్యూస్



ఈనెల 13న జరగనున్న లోక్సభ ఎన్నికల సందర్భంగా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్ స్లిప్పులను సంబంధిత బూత్ స్థాయి అధికారుల ద్వారా పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పార్టీలు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇట్టి స్లిప్పులలో ఓటరు ఏ పోలింగ్ స్టేషన్ నంబర్లో ఉన్నారు .లొకేషన్ క్రమసంఖ్య పోలింగ్ తేదీ సమయం వివరాలు స్పష్టంగా పేర్కొన్న పడ్డాయని ఆయన తెలిపారు. ఈ ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్ గైడ్ సి విజిల్ కరపత్రాన్ని ప్రతి ఇంటికి అందజేశామని, ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఏదైనా సమాచారం ఫిర్యాదును ఈ యాప్ ద్వారా చేయవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తుందని సెలవు అని పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా బాధ్యతగా తమ హెూట హక్కును వినియోగించుకోవాలని, ప్రధానంగా నూతన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని తొలి అనుభూతి పొందాలన్నారు .ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫోటోతో ఉన్న ఓటర్ కార్డు, లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన మరో 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్తే అక్కడ ఓటు వేయడానికి అనుమతి ఇస్తారని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డు ,బ్యాంకు పాస్బుక్, పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ,పాన్ కార్డ్ ,ఆధార్ కార్డ్, జాతీయ జనాభా రిజిస్టర్ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్పోర్ట్ ,తో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఫోటోతో గల ఐడెంటిటీ కార్డు దివ్యాంగుల గుర్తింపు కార్డు, చట్టసభల్లో సభ్యత్వాన్ని చూపే అధికార గుర్తింపు కార్డులలో ,ఏదో ఒకటి గుర్తింపు కార్డు ,ను తీసుకొని పోలింగ్ స్టేషన్ కి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం ఒక గంటపొడిగించిందని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

**కామారెడ్డి,మే 06 సూర్యా మేజర్ న్యూస్**

ఈనెల 13న జరగనున్న లోక్సభ ఎన్నికల సందర్భంగా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్ స్లిప్పులను సంబంధిత బూత్ స్థాయి అధికారుల ద్వారా పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పార్టీలు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇట్టి స్లిప్పులలో ఓటరు ఏ పోలింగ్ స్టేషన్ నంబర్లో ఉన్నారు .లొకేషన్ క్రమసంఖ్య పోలింగ్ తేదీ సమయం వివరాలు స్పష్టంగా పేర్కొన్న పడ్డాయని ఆయన తెలిపారు ..ఈ ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్ గైడ్ సి విజిల్ కరపత్రాన్ని ప్రతి ఇంటికి అందజేశామని, ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఏదైనా సమాచారం ఫిర్యాదును ఈ యాప్ ద్వారా చేయవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తుందని సెలవు అని పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా బాధ్యతగా తమ హెూటి హక్కును వినియోగించుకోవాలని, ప్రధానంగా నూతన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని తొలి అనుభూతి పొందాలన్నారు .ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫోటోతో ఉన్న ఓటర్ కార్డు, లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన మరో 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్తే అక్కడ ఓటు వేయడానికి అనుమతి ఇస్తారని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డు ,బ్యాంకు పాస్బుక్, పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ,పాన్ కార్డ్ ,ఆధార్ కార్డ్, జాతీయ జనాభా రిజిస్టర్ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్పోర్ట్ ,తో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఫోటోతో గల ఐడెంటిటీ కార్డు ,,దివ్యాంగుల గుర్తింపు కార్డు, చట్టసభల్లో సభ్యత్వాన్ని చూపే అధికార గుర్తింపు కార్డులలో ,ఏదో ఒకటి గుర్తింపు కార్డు ,ను తీసుకొని పోలింగ్ స్టేషన్ కి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం ఒక గంటపొడిగించిందని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీలు తెలిపారు.



## అనారోగ్యంతో బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మృతి

**బిక్కనూర్ మే 06 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ (60) ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుమోహన్ గౌడ్ మృతి చెందాడు. గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ నూతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్తో పాటు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## అంబలి వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**ఎల్లారెడ్డి 6మే. సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ సత్యం గత 21 సంవత్సరాల నుండి ప్రతి ఎండాకాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే కొరకు నడుపుతున్న అంబలి కేంద్రాన్ని సోమవారం స్థానికంగా గాంధీ చౌక్ లో శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కురమ సాయిబాబా, గాదె తిరుపతి. నాగం గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మూడు పార్టీల ప్రచారం నామ మాత్రమే

**గాంధారి,06మే,సూర్య మేజర్ న్యూస్ :**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేల గాంధారి మండలంలో ఆయా పార్టీల నాయకులు ప్రచారం నామమాత్రంగానే కొనసాగిస్తున్నారు.జహీరాబాద్ పార్లమెంట్ లో గాంధారి మండలం ప్రధాన కేంద్రం. ఇక్కడ ఏ పార్టీకి మెజారిటీ వస్తుందో వారే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ గా గెలుస్తారు. అలాంటి గాంధారి మండలంలో ప్రధాన పార్టీల ప్రచారం మందకోడీగా కొనసాగుతుంది.మండలంలో 44 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం 46 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల కొరకు మండలంలో 39698 ఓటర్లు తమ ఓటు హక్కును ఉనియోగించుకుంటున్నారు. అయితే ఇందులో 32 వేల నుండి 34 వేల ఓట్లు పోలయ్యే అవకాశం ఉంది.కానీ ఇప్పటి వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు కానీ వారి అనుచరులైన ప్రధాన నాయకులు కానీ ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించలేదని తెలుస్తుంది. కేవలం నామమాత్రంగా స్థానిక ద్వితీయ శ్రేణి నాయకులు అక్కడక్కడ ప్రచారం నిర్వహించినట్లు ఫొటోలు దిగుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు మండలంలో కార్యకర్తల సమావేశాలు, బైక్ ర్యాలీలు నిర్వహించి మమ అనిపించారు.

### కాంగ్రెస్లో అన్ని తానై ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ప్రచారం

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్ని తానై కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ తరుపున ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యకర్తలలో ఉత్సహం నింపుతూ మండలంలో కాంగ్రెస్ కు మెజారిటీ తేవాలని సూచిస్తున్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ కేవలం ఒక్కసారి మాత్రమే వచ్చి రోడ్ షో నిర్వహించి వెళ్లిపోయారు. తర్వాత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మండలంలో రెండు సార్లు బైక్ ర్యాలీ నిర్వహించారు. కేవలం ఎమ్మెల్యే వచ్చినపుడే మండల నాయకులు, బూత్ అధ్యక్షులు హడావిడి చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. తర్వాత ఎవరి దారి వారిదే.అసెంబ్లీ ఎన్నికలలో ఉన్న హడావిడి ప్రచారం కనిపించడం లేదు. అధికార కాంగ్రెస్ పార్టీ తమ ఉనికిని నిలబెట్టటానికి కావలసిన కృషి చేయడం లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది.

### బీజేపీలో అంతర్గత విభేదాలు

జహీరాబాద్ పార్లమెంట్లో ఈ సారి ఎలాగైనా బీజేపీ జండా ఎగురవేయాలని అనుకున్న, అది అంత సులభం కాదనేది కనిపిస్తుంది. బీజేపీ అభ్యర్తిగా మాజీ బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ బరిలో ఉన్నారు.మోడీ చరిష్మా, దేశంలో బీజేపీ హవా, రామ మందిర నిర్మాణంతో పాటు బీబీ పాటిల్కు నియోజకవర్గంలో స్వంత క్యాడర్ కలిసి వచ్చే అంశాలు. కానీ బీజేపీలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గలలోని మండలాలలో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు కొంత కలవర పెడుతున్నాయి. పాత బీజేపీ నాయకులకు బీబీ పాటిల్తో కలిసి వచ్చిన నాయకులకు మధ్య పోసగటం లేదు. గాంధారి మండలంలో పాత బీజేపీ నాయకులు, కొత్త మండల అధ్యక్షుడు మధ్య సక్యత లేదనేది స్పష్టంగా కనపడుతుంది. ఇటీవల జరిగిన బైక్ ర్యాలి, అల్లదుర్గలో జరిగిన మోడీ సభ ద్వారా విభేదాలు బయట పడ్డాయి. సోషల్ మీడియా సాక్షిగా ఎవరు ఎవరు ఎన్ని డబ్బులు మిగిలించుకున్నారు, ఒక్కో బూత్ కు ఎన్ని డబ్బులు ఇచ్చారు అని ఒక బీజేపీ కార్యకర్త ప్రశ్నించాడు. తర్వాత అతనిని ఏదోలా ప్రలోబపెట్టి సముదాయించారాని మిగతా కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు.బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ సైతం ఒక్కసారి మాత్రమే మండలానికి వచ్చారని, అభ్యర్థి వచ్చినప్పుడే హడావిడి చేస్తూ కనిపిస్తున్నారు మండల స్థాయి నాయకులు. మోడీ చరిష్మా, బీజేపీ హవా, రామాలయ నిర్మాణాన్ని ఓటు దిశగా మల్చుకోలేక పోతున్నారు. కేవలం ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ప్రచారం చేసినట్లు ఫోటోలు దిగుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహించలేదు.మండలంలో బీజేపీకి ముందుండి నడిపించే ప్రధాన నాయకుడు లేకపోవడం ప్రధాన లోటు. తాండలలో బీజేపీ కి ఓటు వేసే వారు చాలా మంది ఉన్న వారిని కలిసి బీజేపీ వైపు తిప్పుకోలేక పోతున్నారని తండాలలో ఉన్న ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### గాలికి వదిలేసిన బీఆర్ఎస్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ బరిలో ఉన్నారు. పేరుకు తగ్గట్టు ప్రచారం కూడా గాలికే వదిలేసినట్లు ఉన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలలో రెండో స్థానంలో ఉన్న బీఆర్ఎస్ ఈ సారి కనీసం మూడో స్థానంలో నిలుస్తుందో లేదో అనే ధోరణిలో కనిపిస్తుంది. ప్రచారం కూడా అంతతమాత్రమే కొనసాగుతుంది. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు మొత్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దింతో తృతీయ శ్రేణి కార్యకర్తలతో ప్రచారం చేయాల్సిన పరిస్థితి. ఇప్పటి వరకు అన్ని విధాలుగా అనుభవించి ఇప్పుడు పార్టీ మారడంతో తర్వాత తరం కార్యకర్తలు ముందుకు రావాల్సి వచ్చింది. అయితే వారికి ప్రచారంలో అంత అవగాహన లేకపోవడంతో ఎలాగోలా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థి గాలిఅనిల్కుమార్ నామ మాత్రంగా ఒకసారి కార్యకర్తల సమావేశం నిర్వహించి వెళ్లిపోయారు.పార్టీలో ఉన్నాం ఏదో ప్రచారం చేయాలి అనే విదంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఇక్కడ కూడా ప్రధాన సమస్య నాయకత్వం లేక పోవడమే.మండలంలో ఒకరిద్దరూ నాయకులు ఉన్న వారు కూడా మాజీఎమ్మెల్యేసురేందర్ అనుచరులే.గత అసెంబ్లీ ఎన్నికలలో మండల కేంద్రంలో బీఆర్ఎస్ మెజారిటీ వచ్చింది. ఈ సారి కనీసం చెప్పుకునే ఓట్లుకూడా వస్తాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ ఉద్యమ నాయకులు.

ఏది ఏమైనా ప్రచారానికి ఇంకో వారం రోజులు మాత్రమే ఉండటంతో ఇప్పటికైనా ప్రధాన పార్టీల అభ్యర్థులు చొరవ తీసుకోని మండల నాయకులను,బూత్ స్థాయి కార్యకర్తలకు దిశనిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బూత్ స్థాయిలో మెజారిటీ ఓట్లు రాబడితేనే విజయం సాధ్యం అవుతుంది.అలాగే కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు కస్టపడి తమతమ నాయకులను గెలిపించాల్సిన బాధ్యత తీసుకోవాలి. ఇప్పుడు విభేదాలు, పంతాలు, పట్టింపులు పక్కకు పెట్టి ఒకతాటిపై రావాల్సిన అవసరం ఉంది.ఈ పార్లమెంట్ ఎన్నికలలో గాంధారి మండలంలో ఎవరికీ మెజారిటీ వస్తుందో చూడాలి.

## ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**లింగంపేట్ 06 సూర్య,మేజర్ న్యూస్**



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లిలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ మండలంలోని షెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు 15 సంవత్సరాల క్రితం కలుసుకుని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువలతో ఘనంగా సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు. పదవ తరగతి చదువు తున్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బాధలోనైనా సంతోషంలోనైనా నీకు నేనున్నా నేస్తం అంటూ ఒకరికొకరు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుధ,పోచయ్య, బండి లక్ష్మయ్య,రామస్వామి రాజిరెడ్డి,బ్రహ్మం,మారుతి, బాబు,దుర్గాప్రసాద్,రాములు,లింగం,లక్ష్మణ్ సత్యనారాయణతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.